ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 169
గురువారం 15 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

50 ఏళ్ల చంద్రబాబు అనుభవానికి పవన్ పరీక్ష..
40 శాతం లెక్క ఇదే..!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 14)
స్థానిక ఎన్నికలలో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు సరికొత్త రాజకీయానికి తెరతీస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా 50 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థత, సహనాన్ని పరీక్షించేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యవహార శైలి ఉందని అంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి కోసం తాము తగ్గామని చెబుతున్న పవన్.. ఇప్పుడు టీడీపీ ఆ మేరకు తగ్గాల్సిందేనని సంకేతాలు పంపుతున్నట్లుగా చెబుతున్నారు. జనసేన బలాబలాలతో సంబంధం లేకుండా మొత్తం పదవుల్లో 40 శాతం వాటా అడగడం, ఆ విషయాన్ని బహిర్గతం చేయడం ద్వారా అవసరమైతే ఒంటరి పోటీకి రెడీ అన్నట్లుగా జనసేన వైఖరి ఉందని అంటున్నారు. దీంతో కూటమిలో పొత్తు లెక్కలు క్షణక్షణానికి ఉత్కంఠ పెంచేస్తున్నాయని అంటున్నారు.

స్థానిక ఎన్నికల్లో తమకు 40 శాతం సీట్లు ఇవ్వాలని పట్టుబడుతున్న జనసేన, 40 శాతం వాటా తమ హక్కుగా భావిస్తోందని చెబుతున్నారు. దీంతో ఒక్కసీటు తగ్గినా కుదరదు అన్నట్లుగా జనసేన అధినేత సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. ఈ కారణంగా సీట్ల పంచాయితీపై పీటముడి ఉత్కంఠకు గురిచేస్తోందని చెబుతున్నారు.

2

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల..
మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

తొలి దశ నవంబర్ 26న పోలింగ్
మూడో దశ డిసెంబర్ 2న ఎన్నికలు
ఈ నెల 28న మున్సిపల్ ఎన్నికలు
ఈ నెల 30న మున్సిపల్ ఫలితాలు
నవంబర్ 3న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 14)
ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా బుధవారం విజయవాడలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చింది.

జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం..

ఇక రోజువారీ విచారణ
జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 14)
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై ఉన్న సీబీఐ కేసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసులను కూడా రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం కానుంది.ఈ కేసుల్లో జగన్‌తో పాటు మరో 70 మంది నిందితులను వ్యక్తిగతంగా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. జగన్‌పై దాదాపు దశాబ్దకాలంగా 9 ఈడీ ఛార్జిషీట్లు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఈడీ అధికారులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.సీబీఐ కోర్టులో నిందితులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు రాకపోవడంతో కేసుల విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈడీతో పాటు మాజీ మంత్రి హరిరామజోగయ్య, మరికొందరు కూడా విచారణను వేగవంతం చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తీసుకున్న తాజా నిర్ణయంతో జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఇకపై వేగంగా ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది.

ఉగ్రవాదంపై బిమ్‌స్టెక్ దేశాల ఉమ్మడి పోరు: షా పిలుపు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,అక్టోబర్ 14)
తమ ప్రాంతాల్లో ఉగ్రవాదాన్ని నిరోధించడానికి, ఉగ్రవాదులకు నిధుల ప్రవాహాన్ని, సంఘటిత నేరగాళ్ల మూరా కార్యకలాపాలను అరికట్టడానికి, ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు ఎక్కడా ఆశ్రయం లభించకుండా చూడటానికి బలమైన ప్రాంతీయ సహకారం అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం బిమ్‌స్టెక్ దేశాలకు పిలుపునిచ్చారు. దిల్లీలో జరిగిన బిమ్‌స్టెక్ దేశాల తొలి హోంమంత్రుల సమావేశంలో షా మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని భారతదేశం ఏమాత్రం సహించదని ఉద్ఘాటించారు. ప్రతి సభ్య దేశపు భద్రతా ఏర్పాట్లు ఇతర సభ్య దేశాల భద్రతకు తోడ్పడతాయన్న నమ్మకమే బిమ్‌స్టెక్ దేశాల భాగస్వామ్యాన్ని పరిపుష్టం చేస్తుందని ఆయన చెప్పారు. దాంతో పాటు.. పరస్పర చట్టపరమైన సాయం, నిందితుల అప్పగింత విషయంలో సభ్య దేశాలన్నీ సహకరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల దొంగరవాణాను అరికట్టడమనేది ఒక్క దేశం చేసే ప్రయత్నాల వల్ల మాత్రమే జరగదని షా అన్నారు. "డ్రగ్స్ ద్వారా వచ్చే అక్రమ ఆదాయం సంఘటిత ముఠాల నేరాలకు ఆర్థిక బలాన్ని ఇవ్వడమే కాకుండా, ఉగ్రవాదులకు నిధులు సమకూర్చడానికీ ఉపయోగపడుతోంది. ▶2లో

జనసేన వాటా 40.1%... హీట్ పుట్టిస్తున్న మంత్రి దుర్గేష్ ట్వీట్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 14)
మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ వ్యూహాలు రాజకీయాలను రసవత్తరంగా మార్చేస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు బలం ఉన్న చోట పోటీ చేస్తామని, తమ త్యాగాలకు గుర్తింపు ఇవ్వాలని కోరుకుంటూ వచ్చిన జనసేన ఇప్పుడు కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని అమలు చేస్తోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా తాము 40.1 శాతం సీట్లు అడుగుతున్నామని, జనసేన వాటా కింద ఆయా పదవులను వదిలేయాలని మంత్రి కందుల దుర్గేష్ చేసిన ట్వీట్ విస్తృత చర్చకు దారితీస్తోంది. ఇప్పటివరకు కూటమిలో సీట్ల సర్దుబాటుపై ఊహాగానాలు మాత్రమే ప్రచారంలో ఉండగా, మంత్రి కందుల దుర్గేష్ మాత్రం అధికారికంగా ఎక్స్ లో వివరాలు వెల్లడించి మిత్రపక్షం టీడీపీని తీవ్ర ఒత్తిడికి ఉలికిపాటుకు గురిచేశారని అంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 17 కార్పొరేషన్లు, 90 మున్సిపాలిటీలు, 16 నగర పంచాయతీలు, 4843 కార్పొరేటర్, కౌన్సిల్ పదవులు ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. జనసేన వాటా ప్రకారం ఇందులో 40 శాతం పదవులు జనసేనకు దక్కుతాయని మంత్రి ట్వీట్ చేశారు. ఈ పదవులకు తోడుగా స్టాండింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ ఇలా మున్సిపాలిటీల్లో ఉన్న అన్ని పదవుల్లో తమకు వాటా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ఇలా మొత్తం 5,220 పదవులు ఉంటే అందులో తమకు 2091 పోస్టులు కట్టబెట్టాలని స్పష్టం చేస్తూ మంత్రి చేసిన ట్వీట్ హీట్ పుట్టిస్తోంది. జనసేనా వాటా ప్రకారం 17 కార్పొరేషన్లలో 6 మేయర్, అంతే సంఖ్యలో డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వాల్సివుందని మంత్రి స్పష్టం చేశారు. ఇక 90 మున్సిపాలిటీల్లో 40 శాతం వాటా కింద 38, వైస్ చైర్మన్ పదవులు 41 చొప్పున ఇవ్వాలని జనసేన ప్రతిపాదిస్తున్నట్లుగా చెప్పారు. కొన్ని చోట్ల 40 శాతం, మరికొన్నిచోట్ల 35 శాతం పదవుల వాటా కోరుతున్న జనసేన మొత్తంగా సగటు 40 శాతం దాటకుండా చూసుకుంది. దీనిద్వారా తాము టీడీపీతో సమానంగా పదవులు కోరుకుంటున్నట్లు స్పష్టం చేసిందని అంటున్నారు. ▶మిగతా 2లో

కనక దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



(షణ్ముఖ వెలుగు, విజయవాడ,అక్టోబర్ 14)
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అంతరాలయంలో పూజల అనంతరం అర్చకులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం ఇచ్చారు. ఆలయ అధికారులు పట్టువస్త్రాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి హోంమంత్రి అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. క్యూలైన్లలోని భక్తులకు నమస్కారం చేస్తూ రాష్ట్రపతి ముందుకు సాగారు. అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి రాష్ట్రపతి ముర్ము చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో విజయవాడకు చేరుకున్నారు.

మొదటిపేజీ తరువాయి

జనసేన వాటా 40.1%.. హీట్ పుట్టిస్తున్న మంత్రి దుర్గేష్ ట్వీట్

అంటున్నారు. జనసేన సామర్థ్యానికి తగినట్లు ఆ పార్టీ గెలిచే అవకాశం ఉన్నచోట సీట్లు ఇచ్చేందుకు తమకు అభ్యంతరం లేకపోయినా, బలం లేని చోట కూడా వాటా పేరిట పేచీలకు దిగడంపైనే టీడీపీలో అసంతృప్తి వ్యక్తమవుతోందని అంటున్నారు. నిజానికి జనసేనలో మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులకు తగిన అభ్యర్థులు చాలా చోట్ల లేరన్న విషయాన్ని కూడా ఆ పార్టీ దృష్టిలో పెట్టుకోవాలని అంటున్నారు. విజయవాడ మేయర్ సీటు కోరుకుంటున్న జనసేన తన అభ్యర్థి కోసం మళ్లీ టీడీపీ నాయకుడు వంగవీటి రాధాకృష్ణను తీసుకుంటోందని, ఇదే పరిస్థితి చాలా చోట్ల ఉందని అంటున్నారు. స్థానిక ఎన్నికల్లో జనసేన బలం పెంచుకోవడం కోసం ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలనే ఆలోచనతో ఎక్కువ సీట్లు అడుగుతోందని, అయితే సరైన అభ్యర్థులు లేకపోతే ప్రత్యక్ష ఎన్నికల్లో నెగ్గుకు రావడం అంత సులువైన విషయం కాదన్న నిజాన్ని జనసేన పెద్దలు పరిశీలించాలని టీడీపీ కేడర్ సూచిస్తున్నారు. మొత్తానికి జనసేన ఆశలు, ప్రతిపాదనలు టీడీపీ అధిష్టానంతోపాటు ఆ పార్టీ నేతలను కంగారెత్తిస్తున్నట్లుగా చెబుతున్నారు.

ఉగ్రవాదంపై బిమ్‌స్టెక్ దేశాల ఉమ్మడి పోరు: షా పిలుపు

మాదక ద్రవ్య తయారీకి ఉపకరించే రసాయనాల రవాణా, డార్క్ వెబ్ ద్వారా జరిగే లావాదేవీలు మరింత జటిలమైన సవాలు విసురుతున్నాయి" అని ఆయన చెప్పారు. బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్(బిమ్ స్టెక్) అనేది బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశం, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్ దేశాలతో కూడిన ఒక ప్రాంతీయ కూటమి.

ఉగ్రచర్యలను మానవాళిపై నేరంగా చూడాలి

ఐరాసలో భారత్ డిమాండ్

ఐక్యరాజ్యసమితి: ఒక నిర్దిష్ట స్థాయిని దాటే ఉగ్రవాద చర్యలను మానవాళికి వ్యతిరేకంగా జరిగే ఐక్యరాజ్యసమితి నేరాల చట్ట పరిధిలోకి తీసుకురావాలని భారతదేశం పిలుపునిచ్చింది. అదే సమయంలో ఇలాంటి ఉగ్రవాద చర్యలను, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, నిందితులను శిక్షించడం అనేవి ప్రాథమికంగా ఆయా దేశాల జాతీయ చట్టాలు, న్యాయవ్యవస్థల బాధ్యత అని పేర్కొంది. యూఎన్ జనరల్ అసెంబ్లీ కమిటీ సమావేశంలో భారత పర్మనెంట్ మిషన్ కౌన్సిలర్ ఆర్.మైథిలి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద చర్యలను, నేరాలను అరికట్టడం, విచారణ చేయడం కోసం ఆయా దేశాల ప్రాథమిక బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. అదే సమయంలో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదనే ప్రాథమిక సూత్రానికి గౌరవం ఇవ్వాలని తేల్చిచెప్పారు.

50 ఏళ్ల చంద్రబాబు అనుభవానికి పవన్ పరీక్ష..

ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఒత్తిడికి గురిచేసి తన మాట నెగ్గించుకునేలా పవన్ ఆలోచన ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి సైతం మిత్రపక్షంపై మెతక వైఖరితో ఉండటం వల్ల టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయని అంటున్నారు. 40 శాతం వాటా సీట్లు అడుగుతున్న జనసేన మళ్లీ ఆయా సీట్లలో పోటీకి తమ పార్టీ నేతలనే తీసుకోవడం ఏం రాజకీయమో కూడా అర్థం కావడం లేదని టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ముఖ్యమంత్రిని ఒత్తిడిక గురిచేసి..

సీట్ల సర్దుబాటులో తన మాట నెగ్గించుకోవడమనే ఏకైక లక్ష్యంతో డిప్యూటీ సీఎం పవన్ పావులు కదుపుతున్నట్లుగా చెబుతున్నారు. ఇందుకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుపైనే తన అస్త్రాలు ప్రయోగిస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. పవన్ విషయంలో టీడీపీ అగ్రనేత చంద్రబాబుతోపాటు యువనేత లోకేశ్ కృతజ్ఞతాభావంతో ఉండటాన్ని పవన్ తనకు అనుకూలంగా మలుచుకున్నారని అంటున్నారు. అందుకే తాను కోరుతున్న సీట్ల విషయాన్ని బయటపెట్టి కూటమిలో ఇతర పక్షాలను ఒత్తిడికి లోను చేశారని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ కోసం తగ్గినట్లు చెబుతున్న పవన్, తన పార్టీకి ఉన్న వాస్తవ బలాన్ని ఇప్పుడు పరిగణనలోకి తీసుకోకపోవడంపైనే అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ అడిగిన అన్ని సీట్లు ఇచ్చినా, కొన్నిచోట్ల సమర్థులైన నేతలు లేక తమ పార్టీ నుంచి నాయకులను చేర్చుకుని పోటీకి పెట్టిన విషయాన్ని మరచిపోకూడదని కొందరు టీడీపీ నాయకులు గుర్తు చేస్తున్నారు. కానీ, పవన్ మాత్రం ఇప్పుడు గతాన్ని వదిలేసి అదే పద్ధతిలో ఎక్కువ సీట్లు తీసుకోవడమే కాకుండా, తమ పార్టీ నేతలను దిగుమతి చేసుకునే వ్యూహాన్ని అమలు చేస్తున్నారని చెబుతున్నారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో తన పార్టీని బలోపేతం చేసుకోవడంతోపాటు స్థానిక సంస్థల్లో జన సేన భాగస్వామ్యం పెంచుకోవాలనే ఎత్తుగడను అమలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. నిజానికి కూటమిగా ఉన్నప్పుడు పార్టీల ఓట్ల శాతం ఆధారంగా సీట్ల పంపిణీ ఉంటుందని అంటున్నారు. కానీ, జనసేన మాత్రం తమ పార్టీ ఓటింగుతో సంబంధం లేకుండా బలంగా ఉన్నామని, కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీతో సమానంగా వాటా కావాలని కోరుకోవడంపైనే పరిశీలకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇక కూటమిగా చర్చలకు కూర్చొన్న సమయంలో ఎక్కడో ఒక చోట ఏకాభిప్రాయానికి రావాల్సివుండగా, పవన్ మాత్రం మొండి పట్టుదలతో తాడోపేడో తేల్చేసుకుందాం.. అన్న స్థాయికి చర్చల వాతావరణాన్ని తీసుకువెళ్లడం కూడా రాజకీయంగా వేడిపుట్టిస్తోందని అంటున్నారు. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉండగా, 6 మేయర్, 38 మున్సిపల్ చైర్మన్ పదవులను కోరుతున్న జనసేన ఒక్క స్థానం కూడా వదులుకోలేమని చెప్పడం ద్వారా ధృడమైన వైఖరి తీసుకున్నట్లుగా సంకేతాలు పంపుతోందని అంటున్నారు. ఈ విషయమై టీడీపీలోనూ అంతర్గతంగా భారీగా చర్చ జరుగుతున్నట్లు చెబుతున్నారు. జనసేనకు వాస్తవ బలం ఉన్న చోట సీట్లు ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం లేకపోయినా, 40 శాతం వాటా అంటూ ఎక్కువ సీట్లు అడగడంపై ఆ పార్టీలో క్షేత్రస్థాయి నుంచి పార్టీ పొలిట్ బ్యూరో వరకు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లుగా చెబుతున్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కు భయపడి ఎవరూ ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడే సాహసం చేయలేకపోతున్నారని అంటున్నారు.

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల.. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు

తొలి విడతలో భాగంగా 100 పట్టణ స్థానిక సంస్థలకు (ఖూదీ) ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి 18 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, 19న పరిశీలన, 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించి, 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 3న పోలింగ్, 5న ఫలితాలు వెల్లడిస్తారు. ఇక మూడో విడతలో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్, లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తారు. రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కుముడులు వీడి, ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు మార్గం సుగమమైంది.

న్యాయవాదులకు ప్రొటెక్షన్ యాక్ట్ ఇంప్లిమెంట్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 14)

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని స్థానిక మున్సిఫ్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ గౌస్ బాషా కోరారు. బుధవారం అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌస్ భాషా మాట్లాడుతూ మాచర్ల సబ్ కోర్టును ఎస్టాబ్లిష్ చేయాలని, న్యాయవాదులకు ప్రొటెక్షన్ యాక్ట్ ఇంప్లిమెంట్ చేయాలని ఆయన కోరారు. విషయంపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి స్పందించి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో న్యాయవాదులు షేక్ గాలి సాహెబ్, గంగుల శ్రీనివాసరావు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, అనిల్ కుమార్, కే డేవిడ్ రాజు, వై కృష్ణమూర్తి, పుల్లారావు, రాంబాబు వెంకటేశ్వర్లు, యు లక్ష్మీనారాయణ, ఖాసిం సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వే పై విచారణ జరిపి న్యాయం చేసిన మాచర్ల తాసిల్దార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 14)

మండలంలోని అమ్మాని జమ్మలమడక గ్రామానికి చెందిన గాదె లింగమ్మ తండ్రి పెద్ద వెంకటరెడ్డి అనువారు తమకు మాచర్ల గ్రామ సర్వే నెం.74-దీ నందు 0.2550 సెంట్లు వ్యవసాయ భూమి కలదని, సదరు భూమికి వెబ్ ల్యాండ్ అడంగల్ దాఖలా చేసినప్పుడు గాదె చిన వెంకట రెడ్డి అనువారి పేరు తప్పుగా నమోదుకాబడియున్నదని అర్జీ దాఖలు చేయడం జరిగింది. సదరు విషయము గురించి మాచర్ల తహశీల్దారు, మాచర్ల ఆర్ఓఆర్ విచారణ జరిపి సదరు భూమి పై సర్వే జరిపి గాదె లింగమ్మ అనువారికి వెబ్ ల్యాండ్ అడంగల్ నందు నమోదు చేసి అడంగల్ కాపీ వారి భర్త దుర్గింపూడి చైతన్య కు అందజేయడం జరిగింది. త్వరితగతిన అర్జీని పరిశీలించి విచారణ జరిపి న్యాయం చేసిన మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఓఆర్‌కు అర్జీదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కూటమి ప్రభుత్వంలోనే నూకవరం అభివృద్ధి

ఎమ్మెల్యే ఇంటూరి గేశ్వరరావు

రూ.37.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 14)

వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని నూకవరం గ్రామానికి, కూటమి ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ రెండేళ్ల కాలంలో సుమారు కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వలేటివారిపాలెం మండలం నూకవరం గ్రామంలో రూ.14.5 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ కాలువలు, రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, రూ.13.30 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే బుధవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. గ్రామ పరిధిలోని రెండు చిన్న చెరువులను పటిష్టం చేసేందుకు రూ.10 లక్షలు ఖర్చు చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. అలాగే రూ.60 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు జరిపించామన్నారు. అర్హులైన వారందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇలాంటి సంక్షేమ పథకాలను అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. నూకవరం గ్రామాన్ని సొంత ఊరిలాగా భావించి, అభివృద్ధిలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఆయనకు, స్థానికులు పెద్ద ఎత్తున సందడి చేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్య, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాచర్ల శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, మాజీ సర్పంచ్ ఇంటూరి యలమంద, స్థానిక నేతలు ఇంటూరి కోటేశ్వరరావు, ఇంటూరి రవి, దాచర్ల వెంకటరావు, బద్దిపూడి చెంచయ్య, అబ్రహం, ఆనందరావు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్య ప్రవర్తన కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 14)

మేజర్ పంచాయతీ పరిధిలో నివసిస్తున్న గుండా గోవిందమ్మ పట్ల అక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి అసభ్యంగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ నాగార్జున తెలిపారు.

కందిమల్లాయపల్లెలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ గోవిందమాంబ అమ్మవారు

(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 14)

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కందిమల్లాయపల్లెలోని జగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం శ్రీ వీరబ్రహ్మ క్షేత్రంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారి దివ్య ఆశీస్సులతో బుధవారం నాలుగో రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శ్రీ గోవిందమాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాముల వారు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి చతుర్థ అఖండ స్థాపనతో కొనసాగనున్నాయి. ఈ మహోత్సవాల్లో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు. మాసనపల్లె గ్రామం, దువ్వూరు మండలం, కడప జిల్లాకు చెందిన గూడూరు వెంకటరెడ్డి, వారి ధర్మపత్ని రామలక్ష్మమ్మ, కుమారుడు రాజశేఖర్‌రెడ్డి ఈ రోజు ఉత్సవాలకు తాత్కాలిక ఉభయదాతలుగా వ్యవహరించారు. ఇడమకంటి జనార్ధన శివాచార్య, శ్రీ పోలేపల్లి రామబ్రహ్మం కార్యక్రమాల నిర్వహణలో తాత్కాలిక ఆధ్వర్యులుగా వ్యవహరించారు. ఈ వివరాలను మఠం మేనేజర్ పీపీఎన్ ప్రసాద్ తెలిపారు.








పొదిలిలో నూతన షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 14)

పట్టణంలోని స్థానిక నిర్వమహేశ్వరస్వామి దేవాలయంలో స్థానిక కళాకారులు నూతన షార్ట్ ఫిల్మ్‌ను పొదిలి ఎస్ఐ రాజేష్, ఆలయ చైర్మెన్ ఒగ్గు వెంకట్రామయ్య చేతుల మీదుగా పూజ చేయించి బౌండ్ స్క్రిప్టును డైరెక్టర్ రిషికి అందించారు. అనంతరం శివాలయం ప్రాంగణంలో జరిగిన ముహూర్తం షాట్‌కు ఎస్ఐ రాజేష్ యాక్షన్ కట్ చెప్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిల్మ్‌లో ముఖ్య పాత్రలు పోషిస్తున్న అనుదీప్, అశోక్ బండి మీడియాతో మాట్లాడారు. పొదిలిలోని కళాకారులతో ఈ పరిసర ప్రాంతాలలో 15 రోజుల ఒకే షెడ్యూల్‌లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్ రాజ్, శశి, శివకోటి, జయరాంరెడ్డి, అఖిల, హైదరాబద్ నుంచి వచ్చిన డిఓపి వర్మ, నందు నూతన్, విల్సన్, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
15.10.26 గురువారం

మార్కాపురం జిల్లా జెడ్పీ పీఠం పై
కందుల రామిరెడ్డి గురి..!

తెరపై కి పెద్దారవీడు మాజీ జెడ్పీటీసీ కందుల రామిరెడ్డి పేరు
పార్టీ ఆవిర్భావం నుండి కుటుంబ అంకితభావం
కార్యకర్తలకు ఎప్పుడూ అండగా నిలిచే నాయకత్వం
మార్కాపురం జిల్లా అభివృద్ధి పై సర్వత్రా చర్చ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 14)

నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా రాజకీయాల్లో కీలకమైన జిల్లా పరిషత్ చైర్మన్ పదవి రేసు ఊపందుకుంది. ఈ పదవికి సంబంధించి టీడీపీ శ్రేణుల్లో, రాజకీయవర్గాల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు, పెద్దారవీడు మండల మాజీ జెడ్పీటీసీ కందుల రామిరెడ్డి పేరు అత్యంత ప్రముఖంగా వినిపిస్తోంది. పెద్దారవీడు మండలంలో ఆయనకున్న బలమైన పట్టు, అనుచరుల మద్దతు కారణంగా ఈ ప్రాంతం నుండి ఆయనకు ఎదురేలేదని స్థానిక నాయకులు ముక్త కంఠంతో చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి కందుల కుటుంబం పార్టీ కోసం నిస్వార్థంగా, అంకితభావంతో పని చేస్తూ వస్తోంది. గతంలో పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఎదురైన సమయాల్లో, రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులు, వేధింపులను సైతం లెక్కచేయకుండా టీడీపీ వెంటే గట్టిగా నిలబడిన నాయకుడిగా కందుల రామిరెడ్డికి పార్టీ శ్రేణుల్లో బలమైన గుర్తింపు ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలవడం, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ద్వారా అట్టడుగు స్థాయి శ్రేణులతో ఆయన ఎప్పుడూ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ముక్కుసూటి తత్వం, నిజాయితీ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే స్వభావం కందుల రామిరెడ్డి రాజకీయ శైలికి ప్రధాన భూమికగా నిలుస్తున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్థానిక స్థాయిలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఇక ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రతిష్టాత్మకమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనలోనూ, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారన్న పేరుంది. మార్కాపురం జిల్లా సాధన కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటం జిల్లా ప్రజలకు సుపరిచితమే. పార్టీ కోసం కష్టపడిన నాయకత్వానికి గుర్తింపు, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకత్వానికి బాధ్యత, ప్రజా సమస్యలపై నిరంతరం తపించే నాయకత్వానికి సరైన అవకాశం అనే నినాదంతో ప్రస్తుతం కందుల రామిరెడ్డి పేరు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కందుల రామిరెడ్డికి జడ్పీపీఠం దక్కితే మార్కాపురం జిల్లా మరింత వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన అనుచరులు, అభిమానులు గట్టిగా ఆకాంక్షిస్తున్నారు. పెద్దారవీడు మండల తెలుగు యువత అధ్యక్షులు నందిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు ఈ డిమాండ్ ను బలంగా వినిపిస్తున్నారు.



బయోడేటా

పేరు	-	కందుల రామిరెడ్డి
తండ్రి పేరు	-	కందుల నారాయణరెడ్డి
పుట్టిన తేది	-	25-08-1971
కులము	-	రెడ్డి
విద్యార్హతలు	-	ఇంటర్మీడియట్
వృత్తి	-	వ్యవసాయం, వ్యాపారం
చిరునామా	-	డోర్ నెం. 10/90ఏ, జవహర్ నగర్ కాలనీ
నియోజకవర్గం	-	మార్కాపురం
సెల్ నెంబర్	-	9440466466
పబ్లిక్ రిలేషన్స్	-	పార్టీపరంగా సేవా కార్యక్రమాల ద్వారా, వ్యక్తిగతంగాను వ్యాపార పరంగానూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాను.

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

- నేటి నుంచే అమలులోకి 'ఎన్నికల కోడ్'
- మున్సిపల్ ఎన్నికలకు ఈ నెల 18న నామినేషన్ల దాఖలు
- 19న నామినేషన్ల పరిశీలన
- 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు
- జీవీఎంసీ ఎన్నికలు అక్టోబర్ 28
- ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అక్టోబర్ 30
- పుర...ఎవరి పరం...!
- పెరుగుతున్న ఆశావాహులు
- జనరల్ గా కేటాయిస్తూ ఉత్తర్వులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 14)

మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణం మున్సిపాలిటీ చైర్మన్ స్థానానికి రిజర్వేషన్ ఖరారైంది. మరోసారి జనరల్ గా కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరవులు జారీ చేసింది. గత ఎన్నికలలో కూడా మార్కాపురం మున్సిపాలిటీ జనరల్ కే దక్కింది. తాజాగా ఇప్పుడు కూడా అదే పరంపరంగా కొనసాగుతుంది. దీంతో మార్కాపురం పట్టణంలో రాజకీయాలు ఒక్కసారిగా రూపొందుకున్నాయి. మున్సిపల్ పీఠానికి పోటీపడే ఆశావహుల సంఖ్య ఒక్కసారిగా పెరిగాయి. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయింది. అక్టోబర్ 16 నుంచి 18 వరకు ▶మిగతా4లో

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

అమల్లోకి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్
జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 14)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మీడియాతో మాట్లాడారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) తక్షణమే అమలులోకి వచ్చిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ▶4లో



మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

కనిగిరిలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ యార్డ్‌లో ఏర్పాట్ల పరిశీలన

రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

జర్నలిస్టుల పై దాడులు అరికట్టాల్సిందే

గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం డిమాండ్
బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలి
ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్,ఒంగోలు, అక్టోబర్ 14)

దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గొట్టిపాటి నాగేశ్వరావు, ఎస్ వి బ్రహ్మం డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పై దాడులు చేసేందుకు తెగబడిన పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు పిలుపుమేరకు బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ▶మిగతా4లో



ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు

8 మంది అరెస్ట్,

రూ.1.30 కోట్ల విలువైన ఎర్రచందనం,

వాహనాలు, ఇతర సామగ్రి స్వాధీనం 4

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 14)

జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనాతో కలిసి బుధవారం కనిగిరిలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌లను (ఓట్ల లెక్కింపు హాళ్లు) క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రతి కేంద్రంలోనూ భద్రత, వెలుతురు (లైటింగ్), సీసీ కెమెరాల నిఘా, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక వసతులలో ఎలాంటి లోపం లేకుండా పక్కాగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి గందరగోళం తలెత్తకుండా మార్గదర్శకాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్స్ వద్ద త్రీ-టైర్ (మూడు అంచెల) భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లింగ్ ముఠా గుట్టురట్టు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 14)

ఎర్రచందనం అక్రమ నరికివేత, రవాణాపై కడప జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్ఎ కాశి నాయన మండలం ఆకుల నారాయణపల్లె గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 1,984 కిలోల బరువున్న 70 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు, కాఫీ పౌడర్ అట్టపెట్టెలు, గొడ్డళ్లు, రాళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.1,30,34,400గా పోలీసులు అంచనా వేశారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. కడప రెడ్ శాండర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్‌కు అందిన కచ్చితమైన సమాచారంతో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్‌జి సుబ్రహ్మణ్యం, ఇతర పోలీసు సిబ్బంది కలిసి ఆకుల నారాయణపల్లె సమీపంలోని రహదారి పై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్టోబర్ 14న ఉదయం 6 గంటల సమయంలో జ్యోతి వైపు నుంచి వస్తున్న మూడు వాహనాలను పోలీసులు ఆపేందుకు ప్రయత్నించగా, వాటిలో ఉన్న స్మగ్లర్లు గొడ్డళ్లు, రాళ్లతో పోలీసులపై దాడి చేసి పారిపోయేందుకు యత్నించినట్లు పోలీసులు తెలిపారు. అప్రమత్తమైన సిబ్బంది వారిని చుట్టుముట్టి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు అక్కడి నుంచి పరారైనట్లు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 1,984 కిలోల బరువున్న 70 ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వీటి విలువ సుమారు రూ.81.34 లక్షలుగా అంచనా వేశారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన ఈచర్ కంటైనర్, టూఫాన్ వాహనం, మారుతి స్విఫ్ట్ డిజైర్ కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ వరుసగా రూ.28 లక్షలు, రూ.16 లక్షలు, రూ.5 లక్షలుగా పేర్కొన్నారు. కంటైనర్‌లో ఎర్రచందనం దుంగలను దాచేందుకు ఉపయోగించిన కాఫీ పౌడర్‌తో కూడిన 643 అట్టపెట్టెలతో పాటు, పోలీసులపై దాడికి ఉపయోగించిన ఐదు గొడ్డళ్లు, ఆరు రాళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ రూ.1,30,34,400గా పోలీసులు తెలిపారు. అరెస్టయిన ఎనిమిది మందిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన పెరుమాళ్ (42), శక్తివేల్ పొట్టి (37), వెల్లయ్యన్ శ్రీనివాసన్ (43), అన్బళగన్ (46), సురేష్ (22), దురైసామి అన్నామలై (46), కర్ణాటక రాష్ట్రానికి చెందిన రఘు సెల్వకుమార్ (38), ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన చాబోలు వెంకట కుమార్ (22)గా గుర్తించారు.

పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాను పట్టుకుని, విలువైన దుంగలు, వాహనాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్న పోరుమామిళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్‌జి సుబ్రహ్మణ్యం, రెడ్ శాండర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్, పోరుమామిళ్ల ఎస్ఐ ఎ విద్యాసాగర్, ఎస్ ఎ కాశినాయన ఎస్ఐ డాక్టర్ నాయక్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎర్రచందనాన్ని అక్రమంగా నరికినా, దాచినా, కొనుగోలు చేసినా, రవాణా చేసినా లేదా ఈ అక్రమ కార్యకలాపాలకు సహకరించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పునరావృత నేరస్తులపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా సహా ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

నామినేషన్లు స్వీకరిస్తారు. 28న పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 30న ఫలితాలు వెలుపడతాయి. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 40 వార్డులు ఉన్నాయి. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల సంఖ్య 56 11 3 ఇందులో మహిళలు 28 70 పురుషులు 27 41 0 ఇతరులు మూడు మొత్తం 80 కేంద్రాలు ఉన్నాయి. అధిష్టానం అగ్ర నేతలు పొత్తులో భాగంగా ఏ పార్టీకి ఎవరిని కేటాయించిన అందరం పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని వారికి సూచించి పంపుతున్నారు.

అభ్యర్థిత్వాల ఆశల్లో నేతాగణం

రిజర్వేషన్ ఖరారుతో మార్కాపురం జిల్లా కేంద్రంగా వ్యూహ ప్రతివ్యూహాలకు నేతలు పదును పెట్టారు. జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికతో పాటు, చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఆయా స్థానాల్లో తమ అను చరగణాన్ని బరిలోకి దించేందుకు కసరత్తు సాగిస్తున్నారు. తెదేపా అధిష్టానం ఆదేశిస్తే పోటీ పడేందుకు పలువురు సిద్ధంగా ఉండగా టిడిపి సీనియర్ నేత మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున 2014 సంవత్సరంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కావడం జరిగింది ప్రస్తుతం మార్కాపురం జిల్లా కొత్త జిల్లా ఏర్పడ్డాక మార్కాపురం మున్సిపల్ చైర్మన్ ఓసి జనరల్ గా కేటాయించడంతో మరోమారు పోటీకి సిద్ధంగా ఉన్నట్లు ఒక్కలగడ్డ మల్లికార్జున పార్టీ అధిష్టానం, స్థానిక ఎమ్మెల్యే ఆదేశానుసారం పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తుంది. వైకాపా నుంచీ పలువురు అభ్యర్థిత్వాల బరిలో నిలిచారు. ఆ దిశగా ఆశావహులు తమ తమ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

జర్నలిస్టుల పై దాడులు అరికట్టాల్సిందే







జర్నలిస్టులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గొట్టిపాటి నాగేశ్వరావు, ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని అక్రమాల పై ప్రశ్నిస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు చేరుకుంటున్న ఉపాధ్యాయులు, రచయితలు, కార్మిక సంఘాల నాయకులు, వివిధ ప్రతిపక్ష పార్టీల ఆందోళన సమాచారాన్ని చేరవేసేందుకు వెళ్లిన, వెళుతున్న జర్నలిస్టులపై ఆంక్షలు పెట్టి నిర్బంధించే ప్రయత్నం చేసిన పోలీసుల వైఖరి గర్హనీయమన్నారు. మీడియా అని చెబుతున్నప్పటికీ వినకుండా పలువురు జర్నలిస్టులను అనేక చోట్ల న్యూఢిల్లీలో పోలీసులు నిర్బంధించటమే కాక దురుసుగా వ్యవహరించారని విమర్శించారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ వైఖరికి నిరసనగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టామన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల పై దాడులు అరికట్టేందుకు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఎటాక్స్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కలెక్టరేట్ పరిపాలనాధికారి రవికుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ధర్నాకు మద్దతుగా రిపైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, మీడియా ఇన్చార్జ్ ఎల్ రాజు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు ఇఫ్తేకర్ బాషా, టీవీ 9 స్టాఫ్ రిపోర్టర్ ఫైరోజ్ బేగ్, టీవీ5 స్టాఫ్ రిపోర్టర్ ఎన్ జనార్దన్‌రావు, సాక్షి టీవీ స్టాఫ్ రిపోర్టర్ మీసాల శ్రీనివాస్, పి9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ పి కిరణ్, ఆంధ్రప్రభ బ్యూరో ఇన్చార్జ్ పివి భాస్కర్‌రెడ్డి, ఓజి మీడియా ప్రతాపరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఆర్‌వి రాజశేఖర్, డిజెఎఫ్ కన్వీనర్ బొడ్డు శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు, సురేష్, బ్రహ్మయ్య, సిహెచ్ నరసింహారావు, జె ఏడుకొండలు, వెంకటేశ్వర రెడ్డి, సురేష్, సీనియర్ కెమెరామెన్ టి బాలాజీ కుమార్, వీడియో జర్నలిస్టులు టి రాజు, రామరాజు, శివరాం, నక్క వాసు, కొండారెడ్డి, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్నికల షెడ్యూల్ వివరాలను సమగ్రంగా వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలకు అక్టోబర్ 14. 2026న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా, అక్టోబర్ 16 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 18 చివరి తేదీ కాగా, అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 21 మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు ఉంటుంది, ఆ తర్వాత అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. అక్టోబర్ 28న పోలింగ్, అక్టోబర్ 29న అవసరమైతే రీ-పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 30, 2026న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. అలాగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు అక్టోబర్ 19, 2026న ఎలక్షన్ నోటిఫికేషన్, అక్టోబర్ 21న ఆర్ఓ, ఈఓల ద్వారా ఎన్నికల నోటీసు జారీ జరుగుతుంది. నామినేషన్ల స్వీకరణకు అక్టోబర్ 23 చివరి తేదీ కాగా, అక్టోబర్ 24న పరిశీలన, అక్టోబర్ 25న తిరస్కరణల పై అప్పీలు, అక్టోబర్ 26న అప్పీళ్ల పరిష్కారం, అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ, పోటీలోని అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ ఉంటుంది. నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 4న రీ పోలింగ్ (అవసరమైతే) నిర్వహించి, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు చేపడతారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహిస్తున్నారు. ఫేజ్ 1కు నవంబర్ 13న నోటిఫికేషన్, నవంబర్ 15న ఆర్ఓ, ఈఓల నోటీసు, నవంబర్ 17 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 18న పరిశీలన, నవంబర్ 19న తిరస్కరణ పై అప్పీలు, నవంబర్ 20న అప్పీళ్ల పరిష్కారం, నవంబర్ 21న ఉపసంహరణ, తుది జాబితా వెల్లడి, నవంబర్ 26న పోలింగ్, నవంబర్ 29న ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. ఫేజ్ 2, ఫేజ్ 3 ఎన్నికలు ప్రతిదానికీ 3 రోజుల వ్యవధితో ఇదే క్రమంలో కొనసాగుతాయి. పరోక్ష ఎన్నికల విషయానికి వస్తే యుఎల్బీలకు అక్టోబర్ 28న నోటిఫికేషన్ జారీ చేసి, నవంబర్ 1న మెంబర్లకు నోటీసులు అందించి, నవంబర్ 5 లేదా 6 తేదీల్లో ప్రత్యేక సమావేశం ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. ఎంపిటిసి, జెడ్పిటిసి పరోక్ష ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న, పంచాయతీలకు నవంబర్ 13న విడుదల కానున్నాయని తెలిపారు. ప్రకాశం జిల్లా పరిధిలో మొత్తం 5 మున్సిపాలిటీలు ఉండగా, ప్రస్తుతం కందుకూరు మినహా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, అద్దంకి, చీమకుర్తి, దర్శి మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. వార్డుల పునర్విభజన ద్వారా ఈ స్థానిక సంస్థలలో వార్డుల సంఖ్య గతంలో ఉన్న 110 నుండి 150కి పెరిగింది. ఇందులో ఒంగోలు కార్పొరేషన్ వార్డులు 50 నుండి 62కి, అద్దంకి 20 నుండి 32కి, చీమకుర్తి 20 నుండి 28కి, దర్శి 20 నుండి 28కి పెరిగాయి. జిల్లాలో మొత్తం 2,77,565 మంది ఓటర్లు (పురుషులు 1,33,470, మహిళలు 1,44,034, ఇతరులు 61) ఉన్నారని, పోలింగ్ కేంద్రాల సంఖ్యను గతంలో ఉన్న 294 నుండి 354కి పెంచడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్లలో సామాజిక వర్గాల వారీగా బీసీలు 1,00,636, ఎస్సీలు 44,724, ఎస్టీలు 8,054, ఇతర వర్గాలు 1,24,151 మంది ఉన్నారు. వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల రిజర్వేషన్ల జాబితా కూడా సిద్ధం చేసి ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఇవిఎమ్‌ల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారానే జరుగుతాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఏ పార్టీ లేదా అభ్యర్థి కులాలు, మతాలు, భాషల మధ్య ద్వేషాలు లేదా విభేదాలు రెచ్చగొట్టేలా వ్యవహరించరాదని హెచ్చరించారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిమితులను కూడా కమిషన్ ఖరారు చేసిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్థానానికి రూ. 25 లక్షలు, కార్పొరేషన్ వార్డు మెంబర్‌కు రూ.10 లక్షలు, మున్సిపల్ చైర్మన్‌కు రూ.20 లక్షలు, మున్సిపల్ వార్డు మెంబర్‌కు రూ.7.50 లక్షలు, నగర పంచాయతీ చైర్‌పర్సన్‌కు రూ.10 లక్షలు, వార్డు మెంబర్‌కు రూ.5 లక్షలుగా పరిమితిని నిర్ణయించారు. అలాగే నామినేషన్ డిపాజిట్ ఫీజు కార్పొరేషన్‌కు రూ.5,000 (ఎస్సీ, ఎస్టీలకు రూ.2,500), మున్సిపాలిటీలకు చైర్మన్, వార్డు మెంబర్ అభ్యర్థులకు నిర్దేశించిన రుసుములను నిర్ణయించారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రాథమిక సౌకర్యాలను ముందస్తుగానే తనిఖీ చేశామని కలెక్టర్ తెలిపారు. సున్నితమైన, అత్యంత సున్నితమైన, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను పోలీసుశాఖతో కలిసి గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను, కోడ్ అమలును, పోలింగ్ కార్యకలాపాలను జాయింట్ కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తారని, ఎన్నికల వ్యయ నియంత్రణ స్క్వాడ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఇప్పటికే రంగంలోకి దిగాయని వివరించారు. త్వరలోనే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మీడియా మిత్రులకు ఎన్నికల సమాచారం నిరంతరాయంగా, పారదర్శకంగా అందజేసేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా 'మీడియా సెల్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా వచ్చి ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, జెడ్పీ సిఈఓ చిరంజీవి, ఈడీ బీసీ కార్పొరేషన్ వెంకటేశ్వరరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐగా వెంకటేశ్వరరావు బాధ్యతలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 14)

మాచర్ల రూరల్ ఎస్ఐగా ఆర్ వెంకటేశ్వరరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. నాదెండ్ల ఎస్ఐగా పనిచేస్తూ బదిలీ పై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు రూరల్ స్టేషన్ నందు ఇన్చార్జ్ ఎస్ఐగా పనిచేస్తున్న వెంకట్రావు తిరిగి మాచర్ల టౌన్ కు వెళ్ళనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు వివాద సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఎన్నికల దృష్ట్యా అల్లర్లకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
5 | 15.10.26 గురువారం

స్థానిక సంస్థల ఎన్నికలకు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలి

అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

(షణ్ముఖ వెలుగు, కడప, అక్టోబర్ 14)
జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పట్టణ స్థానిక సంస్థలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలు వివిధ దశల్లో జరగనున్న నేపథ్యంలో ప్రతి అధికారి తన విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం తొలిదశలో మున్సిపల్ ఎన్నికలు, రెండో దశలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడో దశలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు అక్టోబరు 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు జరగనుండగా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నవంబరు 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నవంబరు 26, 29, డిసెంబరు 2 తేదీల్లో మూడు విడతలుగా జరగనున్నాయని వివరించారు. ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సిబ్బంది నియామకం, రవాణా, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల ముందు, పోలింగ్ సమయంలో, ఎన్నికల అనంతరం చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ఎన్నికల విధులు కేటాయించిన ఆర్వోలు, ఈఆర్వోలు, ఏపీఆర్వోలు పాల్గొన్నారు.







త్రిపురాంతకంలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'
బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొండ్రు పిచ్చయ్య
8 అంగన్వాడీ కేంద్రాల సిబ్బందికి
కేంద్ర పథకాల పై అవగాహన కల్పించారు
ప్రముఖుల చేతుల మీదుగా ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 14)
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా త్రిపురాంతకంలోని 8 అంగన్వాడీ కేంద్రాల సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం బీజేపీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొండ్రు పిచ్చయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలింతలు మరియు పిల్లల ఆరోగ్య భద్రత కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి విపులంగా వివరించారు. సమాజ వికాసంలో అంగన్వాడీ కార్యకర్తలు వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు అనంతరం, అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న నిస్వార్థ సేవలకు గుర్తింపుగా వారిని దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీల పాత్రపై విశ్లేషించారు. త్రిపురాంతకం పట్టణంలో ఎనిమిది అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలకు గౌరవపూర్వక సన్మానం చేశారు. ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సూచించారు సమాజ ఆరోగ్యానికి, చిన్నపిల్లల పోషణకు పునాది వేసే అంగన్వాడీల సేవలు అత్యంత విలువైనవనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేఖరి గొట్టిముక్కల యోహాన్, గుంటి కొండలు, పాటిబండ్ల అశోక్ కుమార్ (టోనీ), దమ్ము కనక బాబు, పిల్లి నితిన్, అరవింద్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి
జిల్లా కలెక్టర్ విజయ సునీతకు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 14)
ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై అనేక దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓట్ల తొలగింపు పై ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఆందోళన కవరేజ్ కోసం వెళ్ళిన జర్నలిస్టుల పై దాడులు చేయడానికి ఖండించింది. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతకు బుధవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులశెట్టి రాధాకృష్ణ, ఆ సంఘం నాయకులు వెన్నా శ్రీనివాసరెడ్డి, పన్నీరు దశరథ, జాకీర్, గుమ్మ అంకయ్య, గాలి కాశిరెడ్డి, భోగినేని సత్యం, తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్ ఫణీంద్రుడుకి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 14)
గిద్దలూరు మండల నూతన తహశీల్దార్‌గా టి ఫణీంద్రుడు బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఏ నాయబ్ హుస్సేన్, మండల సర్వేయర్ ఎం ఆంజనేయులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి భాస్కర్ రావు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర కోశాధికారి పి రంగయ్య, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అరిగేలా వెంకట రామయ్య, బి వెంకటేశ్వర్లు, ఎస్ ఈశ్వర్‌రెడ్డి, ఎన్ నాగేంద్రుడు, పి కొండయ్య, రమణ, స్వర్ణలత, లక్ష్మీదేవి అందరూ గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్, గ్రామ సర్వేయర్లు ఖాజావలి, రాము, వినోద్, మురళి, రమేష్ అందరూ గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓ ఆంజనేయులు, నాయకుడు అల్లూరయ్య, శ్రీనివాసులు, కాజా రామయ్య, మల్లికార్జున, సుధీర్, అందరూ గ్రామ సహాయకులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి నాలుగో రోజు అలంకారం
మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు
భారీగా తరలివచ్చిన భక్తజనం





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 14)
మైదుకూరు పట్టణంలోని అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాలంకార శోభితగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తజనంతో సందడిగా మారింది. మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు తమ కుటుంబాలపై ఉండాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి శాలను పండుగ వాతావరణం ప్రతిబింబించేలా అలంకరించడంతో పాటు భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. అమ్మవారి దర్శనం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజూ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుండటంతో మైదుకూరు పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తుల విశేష స్పందనతో అమ్మవారి శాల పరిసరాలు భక్తిమయంగా మారాయి. రానున్న రోజుల్లోనూ నవరాత్రి ఉత్సవాలు మరింత వైభవంగా కొనసాగనున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 14)
చిన్నగంజాం మండలంకు నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్ బుధవారం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరికి పూల గుచ్చం అందజేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుఎవరికి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దాం
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 14)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకొని ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేద్దామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 87 మంది సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కుల రూపంలో 48 లక్షల 49 వేల 718 రూపాయలు, 6 ఎల్ఓసి లబ్ధిదారులకు 10 లక్షల 66 వేల 243 రూపాయలు మొత్తంగా 93 మంది లబ్ధిదారులకు 59 లక్షల 15 వేల 961 రూపాయలు విలువైన చెక్కులు మరియు ఎల్వోసీలు పంపిణీ చేయడం జరిగిందని మన ప్రభుత్వం ఏర్పాటైన అప్పటినుండి ఇప్పటివరకు మార్కాపురం నియోజకవర్గంలో సుమారు 1200 మంది సీఎం సహాయనిధి లబ్ధిదారులకు 11 కోట్ల రూపాయలు సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ రకంగా గత ప్రభుత్వంలో ఎన్నడు ప్రజలు లబ్ధి పొందలేదన్నారు. పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదన్నారు. తమ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గాన్ని మునుపెన్నడు లేనంతగా అభివృద్ధి చేస్తున్నామని, మార్కాపురం జిల్లా సాధించటంతో పాటు, వెలిగొండ ప్రాజెక్టు నీటిని సాధించామని, ఇంటింటికి పైప్ లైన్ స్కీం సాధించామని, రూ.70 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో సిసి రోడ్లు, తారు రోడ్లు ఏర్పాటు చేశామని, వచ్చే రెండు సంవత్సరాల ఏడు నెలల కాలంలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మరించిందని మా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తద్వారా మన నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం సహాయనిది లబ్ధిదారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

వాసవీమాతను దర్శించుకున్న
ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

శరన్నవరాత్రి ఉత్సవాల్లో మహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 14)

మైదుకూరు పట్టణంలోని అమ్మవారి శాలలో నిర్వహిస్తున్న శ్రీ వాసవీమాత శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన బుధవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

ఎవాసవీమాతను దర్శించుకుని పూజలు చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఉత్సవాల్లో భాగంగా మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ అమ్మవారి శాలలోని వాసవీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. వేదోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన అనంతరం, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అమ్మవారి కృపాకటాక్షాలు పట్టణ ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

భక్తి, ఆధ్యాత్మికతతో అలరించిన ఉత్సవాలు

ఎశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారిని వివిధ అలంకారాల్లో దర్శించుకునే అవకాశం కల్పిస్తుండటంతో భక్తులు విశేషంగా తరలివస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేపడుతున్నారు. మహాలక్ష్మీదేవి అలంకారంలో వాసవీమాత దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ మరియు వారి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైదుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భక్తజనుల సమక్షంలో ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగాయి.







85 మంది లబ్ధిదారులకు రూ.1.10 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, అక్టోబర్ 14)

ప్రొద్దుటూరులోని మైదుకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైదుకూరు నియోజకవర్గానికి చెందిన 85 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,10,52,317 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తోంది. అర్హులైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తూ, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలకు, ఆర్థిక ఇబ్బందుల సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

శ్రీ ఈశ్వరీదేవి మఠంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి



(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 14)

మండలంలోని కందిమల్లాయపల్లె జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి మఠంలో నిర్వహిస్తున్న దసరా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం, ఆశ్వయుజ శుద్ధ చవితి సందర్భంగా జగన్మాత శ్రీ ఈశ్వరీ మహాదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరశివకుమారస్వాములవారు అమ్మవారికి పంచహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీచక్రార్చనతో పాటు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణకు సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయదాతలుగా కందుకూరు, ప్రకాశం జిల్లాకు చెందిన అరటిపాముల సుబ్రమణ్యాచారి దంపతులు, రాలి మాల్యాద్రి దంపతులు, మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన యడవల్లి రామయ్య దంపతులు వ్యవహరించారు. రాత్రి చతుర్థి అఖండ స్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని వివిధ అలంకరణల్లో దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. మఠంలో భక్తి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాలను దేవదాయ శాఖ శ్రీ ఈశ్వరీదేవి మఠం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సి శంకర బాలాజీ పర్యవేక్షించారు.

బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవదానానికి కుటుంబ సభ్యుల అంగీకారం

నల్లమోతు బాబురావు కుటుంబం మానవతా దృక్పథానికి నిదర్శనం
బాబురావు కుటుంబ సభ్యులను అభినందించిన కిమ్స్ హాస్పిటల్స్ యాజమాన్యం



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, అక్టోబర్ 14)

ప్రకాశం జిల్లా మద్దిపాడు గ్రామానికి చెందిన నల్లమోతు బాబురావు (32) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్‌కు గురయ్యారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించి మానవత్వాన్ని చాటుకున్నారు.

బాబురావు బైక్‌పై ప్రయాణిస్తుండగా ప్రకాశం జిల్లా తిమ్మాపురం గ్రామం వద్ద కారు ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యారు. తొలుత ఆయనను ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలుకు తీసుకొచ్చారు. అక్కడ చికిత్స అందించిన డాక్టర్ ఎంఏ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం బాబురావు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు.

జీవన్‌ధాన్ ద్వారా అవయవదానం పై అవగాహన

రోగి ఆరోగ్య పరిస్థితి, వైద్య పరీక్షల వివరాలను వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అనంతరం జీవన్‌ధాన్ ప్రతినిధులు బాబురావు తల్లి ఎన్. రాఘవమ్మ, ఎన్. పూర్ణచంద్రరావు, నాగ మల్లేశ్వరిలకు అవయవదానం ప్రాముఖ్యతను వివరించి, ఇతర రోగులకు ప్రాణాలు నిలబెట్టుకునే అవకాశం కల్పించవచ్చని తెలియజేశారు. ఈ విషయాలను అర్థం చేసుకున్న కుటుంబ సభ్యులు తమ వ్యక్తిగత దుఃఖాన్ని దిగమింగుకుని అవయవదానానికి అంగీకరించారు. డాక్టర్ టి ప్రవీణ్ కుమార్, ఆర్‌సీఓఓ, కె అంకిరెడ్డి, సీఓఓ, డాక్టర్ టి శ్రీహరిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ మాట్లాడుతూ ఆప్తుడిని కోల్పోయిన సమయంలో కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం అభినందనీయం. బాబురావు కుటుంబ సభ్యుల నిర్ణయం సమాజానికి మానవత్వం, సామాజిక బాధ్యతల ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. అవయవదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు కిమ్స్ యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసింది. అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని, ఇలాంటి మానవతా నిర్ణయాలు సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

పేదల వైద్యానికి సీఎం భరోసా
పర్చూరుకు రూ.22 కోట్లకు పైగా సాయం

121 మంది లబ్ధిదారులకు రూ.57 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు
మండలాల వారీగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీకి ఏర్పాట్లు
పేద కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం
ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, అక్టోబర్ 14)

ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను ఆయా మండలాల నేతలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో పెద్ద మనసుతో ఉదారతతో పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గానికి సంబంధించి తాజాగా 121 మంది లబ్ధిదారులకు రూ.57 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ చెక్కులను ఆయా మండలాలకు పంపించినట్లు వివరించారు. ఇప్పటికే పర్చూరు నియోజకవర్గంలో రూ.22 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించినట్లు వెల్లడించారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం లక్ష్యం

చిన్నపాటి వైద్య ఖర్చులు కూడా భరించలేక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని ఏలూరి పేర్కొన్నారు. లక్షల రూపాయల ఖర్చుతో కూడిన వైద్య చికిత్సలను సైతం పేదలు పొందేందుకు ఈ సాయం దోహదపడుతోందన్నారు. అనారోగ్యంతో కుటుంబ పెద్దలు ఆసుపత్రి పాలైతే ఆర్థికంగా చితికిపోయే కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని చెప్పారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని వివరించారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

పర్చూరు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం పొందిన బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించిన సందేశాన్ని వారికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, కష్టకాలంలో అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.

ఉప్పుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి
వన్ డ్రామ్ బాటిల్స్ వితరణ



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 14)

పర్చూరు మండలంలోని ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యశాల రోగులకు సేవలను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు పర్చూరుకి చెందిన పత్తి కొనుగోలు వ్యాపారి కోసన నాగేశ్వర రావు స్వయంగా తన సొంత నిధులతో వైద్యశాలకు అవసరమైన వన్ డ్రామ్ బాటిల్స్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ కి అందించారు. ఈ సందర్భంగా కోసన నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్యశాల అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలను గుర్తిస్తూ, వారి సేవలను రోగులకు మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు వైద్యశాల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ముందుకొచ్చి వైద్యశాలకు అవసరమైన వన్ డ్రామ్ బాటిల్స్ ను ఉచితంగా అందించినట్లు తెలిపారు. డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలను గుర్తిస్తూ ప్రజలు చూపిస్తున్న ఈ ఆదరాభిమానాలకు తాను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని, ప్రజలు ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉప్పుటూరు ప్రభుత్వ వైద్యశాలకు సహాయం చేయడం వల్ల రోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతున్నారని, ఈ సహాయాన్ని అందించిన కోసన నాగేశ్వర రావు సేవగుణాన్ని, దాతృత్వాన్ని ప్రజల ముందు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు వైద్యశాలకు వచ్చిన రోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠంలో వాసవి మాతను దర్శించుకున్న కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ

జిల్లా కమిటీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు, కమిటీ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 14)

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని, బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన జిల్లా కమిటీకి ఆలయ వేద పండితులు, స్థానిక ఆర్యవైశ్య సంఘం కమిటీ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు, సెక్రటరీ సుంకు సురేష్‌బాబు, ఉపాధ్యక్షులు సుంకు సిద్దయ్య, యువజన సంఘం అధ్యక్షులు యాదాల వెంకటసుబ్బయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు ముచ్చర్ల పద్మజ, కమిటీ సభ్యులు పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలు, ప్రత్యేక బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో జిల్లా కమిటీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు అర్చక బృందంతో వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి శాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు తులసి నాగరాజా, వైస్ చైర్మన్ కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, ఉద్యోగుల సంఘం కమిటీ వైస్ చైర్మన్ పబ్బతి చక్రపాణి, జాయింట్ సెక్రటరీ మల్లెముల నారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బచ్చు వెంకట సుధాకర్, స్టేట్ యువజన సంఘం సెక్రటరీ గాజులపల్లి లక్ష్మీనరసింహ, మహిళా మండలి ట్రెజరర్ దేవతి లలిత, గౌరవ సలహాదారులు వల్లంకొండు ధనలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పబ్బతి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అభినందనలు:

అమ్మవారి దర్శనానికి విచ్చేసిన జిల్లా కమిటీకి స్థానిక ఆలయ కమిటీ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు, సభ్యులు అందించిన ఆత్మీయ ఆతిథ్యం, ఘన స్వాగత మర్యాదల పట్ల జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులు ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.









కందుకూరు రూరల్ ఎస్ఐగా కె మరిడి నాయుడు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 14)

కందుకూరు రూరల్ ఎస్ఐగా కె మరిడి నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేతో పాటు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని కూడా కలిసి మొక్కను అందించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రక్రియ మొదలు కాబోతున్న నేపథ్యంలో కందుకూరు మండలంలో శాంతి భద్రతల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఎస్ఐకి సూచించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 14)

రాబోయే ఎన్నికల నేపథ్యంలో చిన్నగంజాం ఎస్ఐ సురేష్ మండలంలోని చిన్నగంజాం జేడ్పి హైస్కూలు,కోత్తపాలెం ,పెదగంజాం మరియు కోత్తగోల్లపాలెం గ్రామ పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు జనసేన శ్రేణులు సిద్ధం కావాలి

జనసేన పార్టీ నాయకులు ఇమ్మడి కాశీనాథ్ పిలుపు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 14)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఆ పార్టీ మార్కాపురం జిల్లా నాయకుడు ఇమ్మడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం మార్కాపురంలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ముఖ్య నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, నాయకులు, కార్యకర్తల బాధ్యతలపై చర్చించారు. కూటమి లక్ష్యాల సాధనకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, సిరిగిరి శ్రీనివాసరావు, ఉమ్మడి రవీంద్ర, పిన్నెబోయిన శ్రీనివాసరావు, తర్లుపాడు సహకార బ్యాంకు చైర్మన్ వెలుగు క్రాంతి, తర్లుపాడు మాజీ మండల అధ్యక్షుడు చేతుల శ్రీనివాసరావు, మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్లు పూజా లక్ష్మి, పిన్నెబోయిన లక్ష్మీరాజ్యం, అల్లూరి పోలేరమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యుడు మట్టం శ్రీనివాసులు, వీర మహిళలు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నక్కలపాలెంలో ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం


పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే
కళ్యాణ మండపం, డైనింగ్ హాలు, రచ్చబండ దిమ్మె ప్రారంభం
పావులూరు, పూసపాడులో పెళ్లి కుమారులకు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, అక్టోబర్ 14)

గ్రామీణ ఆధ్యాత్మికత, అభివృద్ధి కార్యక్రమాల సమాహారంగా నక్కలపాలెం గ్రామంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో నిర్వహించిన శ్రీ పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం, డైనింగ్ హాలును ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అలాగే గ్రామస్థుల సమావేశాలకు, ప్రజల పరస్పర చర్చలకు ఉపయోగపడే రచ్చబండ దిమ్మెను ప్రారంభించారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. పేరుపేరునా పలకరిస్తూ..గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజలను పేరుపేరునా పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడారు. గ్రామస్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన రాకతో గ్రామంలో సందడి నెలకొంది. ప్రజలతో కలిసిమెలిసి సాగిన ఎమ్మెల్యే పర్యటన స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం పావులూరులో కొంగర శ్రీనివాసరావు కుమారుడు వివాహ వేడుక సందర్భంగా పెళ్లి కుమారుడికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పూసపాడులో బొడావుల రఘురాం కుమారుడు వివాహ వేడుకకు హాజరై వరుడుని ఆశీర్వదించారు.





ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, అక్టోబర్ 14)

మండలంలోని పలు గ్రామాలలో ఎస్ఐ సంపత్ కుమార్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రజలతో మాట్లాడి సూచనలు చేశారు. శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ కోరారు. ఎవరైనా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల దృష్ట్యా రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు చెప్పారు.

శ్రీగిరిలో 18 నుండి శరన్నవరాత్రి విశేష కార్యక్రమాలు

శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 14)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు విశేష కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. 18వ తేదీ ఆదివారం శ్రీవారికి తోమాల సేవ, తులసి దళాలతో సహస్రనామార్చన, సాయంత్రం ఏడు గంటలకు హనుమంతు వాహన సేవ, తెనాలికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు విశ్రాంత తెలుగు అధ్యాపకులు రాయప్రోలు జగదీశ చంద్రశర్మచే ఆధ్యాత్మిక ఉపన్యాసం జరుగుతాయి. 19వ తేదీ సోమవారం సాయంత్రం ఏడు గంటలకు శ్రీవారికి ఊంజల సేవ, శ్రీ గిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంగీత విభావరి జరుగుతాయి. 20వ తేదీ మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం, ద్వారకాపాడుకు చెందిన శ్రీ శ్రీనివాస మహిళా భజన సమాజం వారిచే కోలాట ప్రదర్శన జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.





పోరుమామిళ్లలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు







శ్రీదేవి, కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, మల్లెముల నారాయణ, గాజులపల్లె లక్ష్మీనరసింహ, బచ్చు వెంకట సుధాకర్, దేవతి లలిత పలువురు అమ్మవారిశాల కమిటీ సభ్యులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ తదితరులు పాల్గొన్నారు.

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 14)

వాసవిమాత అమ్మవారిని దర్శించుకున్న కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకట రమణ, పలువురు కమిటీ సభ్యులకు పోరుమామిళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్, పెద్దశెట్టి గుడిగుంట్ల ప్రభాకర్‌రావు, ధర్మకర్త కట్టమూరు శ్రీకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాలేపాటి నారాయణ, ప్రధాన కోశాధికారి మిట్ట సుధాకర్, ఉపాధ్యక్షులు తులసి సుధాకర్, సాదు వెంకటేశ్వర్లు, మోటపోతుల శివకుమార్‌తో పాటు పలువురు వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో తులసి నాగరాజు, పబ్బతి చక్రపాణి,

ఘనంగా సత్కరించిన సాదు వెంకటేశ్వర్లు

పోరుమామిళ్ల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, పలువురు కమిటీ సభ్యులకు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉద్యోగుల కమిటీ చైర్మన్ సాధు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పలువురికి ఆహ్వానం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని పలువురు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మోటపోతుల శివకుమార్, సాదు వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 14)

పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని ఐద్వా జిల్లా వ్యాప్తంగా ప్రజల నుండి సేకరించి సంతకాలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్పీడ్ పోస్ట్ ద్వారా బుధవారం పంపించడం జరిగింది. జిల్లా హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఐద్వా గా నిరసన కార్యక్రమాలు చేపట్టామని తమ నిరసనని ప్రభుత్వానికి తెలియజేశామని అయినా ఈ ప్రభుత్వం ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల సంతకాలు ప్రజల నుండి సేకరించి ముఖ్యమంత్రికి పంపించడానికి కర్తవ్యం తీసుకున్నామని అందులో భాగంగా ప్రకాశం జిల్లా నుండి ప్రజలనుంచి సేకరించిన సంతకాలు ముఖ్యమంత్రి కి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే కూటమిగా నడుస్తున్నాయని కానీ ధరలు ఎందుకు అదుపు చేయలేకపోతున్నారని విమర్శించారు. సామాన్యులకు స్థిరమైన ఉపాధి లేక కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే మూల్గే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ఎన్నడూ చూడని విధంగా ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. సంతకాలు చేయించే క్రమంలో మహిళలు ధరలు పెరుగుదలపై ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. ధరలు అదుపు చేయకపోతే భవిష్యత్తులో మహిళలు రోడ్డు ఎక్కడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు బియ్యం ధర ఎన్నడూ లేని విధంగా పెరిగాయి. ఉల్లిపాయలు జిల్లాలో వున్న అన్ని రైతు బజార్లలో ప్రజలకు సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేసి కుటుంబానికి సరిపడినన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ఎలక్షన్ ముందు రేషన్ డిపో ద్వారా నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తామన్న హామీ ఏమైందన్నారు. రేషన్ డిపోలో బియ్యం తప్ప ఏమి ఇవ్వట్లేదని విమర్శించారు. ఇప్పటికే మహిళల్లో పిల్లల్లో పౌష్టికాహారం లేక రక్తహీనత, తదితర అనారోగ్యంతో బాధపడుతున్నారని, ధరలు ఇంతగా పెరిగితే భవిష్యత్తులో పౌష్టికాహారం లేక మహిళలు, పిల్లలు మరింత అనారోగ్యానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ధరలన్నీ అదుపు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కె రాజేశ్వరి, యం పద్మ, యస్‌కె మల్లిక, యస్‌కె అస్మ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ప్రాణాలు నిలబెడుతోంది

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి
నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు కష్టపడుతున్నారు
కులమతాలు, పార్టీలకు అతీతంగా వైద్య సహాయం అందిస్తున్నారు
ఈ సేవకు గుర్తుగా ఓటుతో కూటమికి మద్దతు పలకండి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 14)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల జిల్లా పరిశీలకులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నేతలిద్దరూ కలిసి 120 మంది లబ్ధిదారులకు రూ.51 లక్షలా 87 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 46 విడతలుగా 2,102 మందికి 15,15,23,127 రూపాయల సహాయాలను అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. గుడ్లూరు మండలం 24 మందికి రూ.9,66,333, కందుకూరు మండలం 23 మందికి రూ.11,93,998, కందుకూరు అర్బన్ 23 మందికి రూ.8,55,434, లింగసముద్రం మండలం 25 మందికి రూ.10,33,737, ఉలవపాడు మండలం 8 మందికి రూ.2,59,100, వలేటివారిపాలెం మండలం 17 మందికి రూ.8,78,404 లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏమిటో చాలామందికి తెలియదు. కానీ కూటమి ప్రభుత్వంలో ఎక్కువగా నిధులు ఇచ్చి ప్రాణాలు నిలబెడుతున్నాం. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 2100 మందికి సాయం చేయడం అంటే చాలా గొప్ప విషయం. ఈ విషయంలో ఎక్కువ నిధులు తీసుకొచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. వైద్య సహాయాలు పొందిన వారందరూ ఈ ప్రభుత్వం చేస్తున్న మేలును గుర్తుపెట్టుకోవాలి. రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలి అని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంవైపు నడిపిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పట్టుబట్టి పనిచేస్తున్నాను. ఇంత పెద్ద స్థాయిలో పేదలకు వైద్య సాయం అందించడం సంతోషంగా ఉంది. ఎన్నికలు వచ్చినప్పుడు, అధికారంలో ఉన్న వారికి అండగా నిలబడితే, మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వానికి మద్దతుగా ఓటు వేయండి. తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నేతలు, కార్యకర్తలు కలసి పనిచేసి, స్థానిక ఎన్నికల్లో గెలుపుకు కృషి చేయండి అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పూరిమిట్ల గురునాథం, రాచగర్ల సుబ్బారావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జడ్పీటిసి, ఎంపీపీ, ఎంపీటీసి స్థానాల రిజర్వేషన్ ఖరారు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, అక్టోబర్ 14)

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండలంలో జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ రిజర్వేషన్లు బుధవారం ఖరార్ అయ్యాయి, మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలకు కేటగిరిల వారీగా కేటాయింపులు చేశారు. వీటిలో ఎస్సీలకు 3, బీసీలకు 3, జనరల్ కేటగిరీకి ఆరు స్థానాలు కేటాయించారు. సింగరభట్లపాలెం, విప్పగుంట ఎంపీటీసీ స్థానాలకు ఎస్సీ జనరల్, వెల్లటూరుకు ఎస్సీ మహిళ కేటాయించారు, మాలపాడు బీసీ జనరల్లకు కేటాయించారు, చెరుకూరు, పొన్నలూరు కు బీసీ మహిళలకు రిజర్వ్ చేశారు. చెన్నిపాడు, భోగనంపాడు, రావులకొల్లు జనరల్ కేటగిరి, తిమ్మపాలెం చౌటపాలెం కోటపాడు స్థానాలు మహిళలకు కేటాయించారు. పొన్నలూరు జడ్పిటిసి స్థానాన్ని ఎస్సీ మహిళకు, ఎంపీపీ స్థానాన్ని జనాల మహిళలకు కేటాయించారు. రిజర్వేషన్లు ఖరారావడంతో రాజకీయ సమీకరణాలపై గ్రామాల్లో చర్చలు మొదలయ్యాయి.

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

శ్రీ కంచి కామాక్షి దేవి అలంకరణతో
భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు
మణి ద్వీప వర్ణన, సౌందర్య లహరి పారాయణంతో
మర్మోగిన హరి హార క్షేత్రం







(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, అక్టోబర్ 14)

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి నాలుగవ రోజు బుధవారం పార్వతీ దేవి అమ్మవారు శ్రీ కామాక్షిదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమశ్వరి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో వాసవి మహిళలతో కలసి అమ్మవారికి ప్రీతీపాత్రమైన సౌందర్య లహరి, మణిద్వీప వర్ణనతో క్షేత్రం అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురువారం శ్రీ లలిత దేవి అలంకరణతో పాటుగా అమ్మవారు పసుపు కొమ్ముల అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారని శిద్దా లక్ష్మి పద్మావతి తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగం విస్తృత తనిఖీలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 14)

విజిలెన్స్ అధికారులు విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం 34 బృందాలుగా ఏర్పడి ఉలవపాడు మండలంలోని వివిధ గ్రామాలలో తనిఖీ నిర్వహించారు. మీటరు ఉండి 7 మంది విద్యుత్ చౌర్యానికి పాల్పడడంతో రూ 2.45 లక్షలు, మీటరు లేకుండా 8 మంది విద్యుత్ చౌర్యానికి పాల్పడటంతో రూ.20 వేలు, అనుమతి ఇచ్చిన కేటగిరిలో కాకుండా వేరే కేటగిరీలో వాడుతున్న ఒకరికి రూ.3 వేలు, అనుమతించిన లోడు కంటే అదనంగా వాడుతున్న 241 మందిని గుర్తించి రూ.10.35 లక్షల జరిమానా విధించారు. మొత్తం రూ.13,03,500 జరిమానా విధించినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి హైమావతి, కందుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య, సింగరాయకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాసరావు, ఉలవపాడు ఏఈ పి సాయిబాబుతో పాటు పలు మండలాల ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, అక్టోబర్ 14)
సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి పంచాయతీ పరిధిలో మారెళ్ళగుంటపాలెం, నరసాయిపాలెం, అంజయ్య నగర్, పెద్దకొత్తపల్లి క్రిస్టియన్ పాలెం, పెద్దకొత్తపల్లి గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పలు ప్రదేశాల్లో సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలవల నిర్మాణం చేయుటకు డిఎంఏఫ్ నిధుల కింద రూ.1 కోటి విబిజి రామ్‌జి నిధుల కింద సిసి రోడ్, డ్రైనేజీ కి రూ.50 లక్షలు, పీర్ల సావడి టు బిటి తారు రోడ్డు కి రూ.27.50 లక్షల పనులను బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం మేరకే అభ్యర్థుల ఎంపిక త్వరలోనే కందుకూరు మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి ప్రకటన

స్థానిక ఎన్నికల్లో 100 శాతం గెలుపు మాదే
మీడియా సమావేశంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి
పనితీరు చూసి, ఓట్లు వేయాలని ఎమ్మెల్యే ఇంటూరి విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 14)
పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు స్థానిక ఎన్నికల జిల్లా పరిశీలకులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరులోని టిడిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తల అభిప్రాయం మేరకే అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. సర్వేలు, ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా అభ్యర్థులను నిర్ణయిస్తాం. వందకు వంద శాతం స్థానాలు దక్కించుకుంటాం. కందుకూరు నియోజకవర్గంలో 5 ఎంపీపీ, 5 జడ్పిటిసి, 59 ఎంపీటీసీ, 92 పంచాయతీ స్థానాల్లో జెండా ఎగరవేయటం ఖాయమన్నారు. కందుకూరు మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిని మూడు నాలుగు రోజుల్లో హైకమాండ్ నిర్ణయిస్తుంది. ఎవరికి సీటు వచ్చినా సరే, మిగిలిన వారు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి. అవకాశం రానివారు నిరాశ చెందవద్దు. అలాంటివారికి పార్టీ పదవుల్లో సముచిత స్థానం ఉంటుంది. మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకోవడానికి, హైకోర్టులో వైసీపీ నేతలు కేసులు వేశారు. ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్యే అయినప్పటి నుంచి, పట్టుదలతో పోరాడి అడ్డంకులను తొలగించారు. 15 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. చైర్మన్, 40 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకుంటామని ధీమాగా చెబుతున్నాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనేకమంది ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు పోటీకి ఆసక్తి చూపుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. నిధులను దారి మళ్ళించారు. ఫలితంగా అభివృద్ధి ఆగిపోయింది. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాలన్నా, గ్రామ స్వరాజ్యం రావాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని రాంగోపాల్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు కళ తప్పాయి. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరుతో మళ్లీ మాయ మాటలు చెప్పటానికి వైసీపీ నేతలు రాబోతున్నారు. వారి మాటలు






విని మరోసారి మోసపోకండి. ఈ రెండేళ్లలో చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ప్రభుత్వం, ఎన్ని మంచి పనులు చేసిందో ఒక్కసారి గమనించండి. జగన్ ప్రభుత్వం విధ్వంసాన్ని జ్ఞాపకం చేసుకోండి. మీరే బేరీజు వేసుకుని, మా అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపిస్తారని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి పథకాలను తెలియజేయండి. బంధువులు, స్నేహితులకు కూడా వివరించి ఓట్లు వేయించాలని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాను అని నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిని పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీను, పట్టణ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, మంగపాటి కృష్ణయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, అప్పనబోయిన నరసింహం, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ూూజుఔ×ణ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, రాష్ట్ర కమిటీ నాయకులు బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశం మాదిగ హత్య కేసులో కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం, వ్యవసాయ భూమి వెంటనే మంజూరు చేయాలి

కనిగిరి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో
మార్కాపురం కలెక్టర్‌ను డిమాండ్ చేసిన దళితనేత నీలం నాగేంద్ర





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 14)
సంవత్సరం క్రితం కనిగిరి మండలం మాచవరం గ్రామానికి చెందిన కుడుముల ప్రకాశం అను మాదిగ కులస్తుడిని బిసి రజక కులస్తులైన వారు హత్య చేస్తే కనిగిరి ఆర్డీవో రిలీఫ్ రిపోర్టు పంపలేదని వెంటనే మార్కాపురం కలెక్టర్ ప్రకాశం కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం వ్యవసాయ భూమి కేటాయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బుధవారం కనిగిరి ఆర్డీవో కార్యాలయం ముందు ప్రకాశం కుటుంబ సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు నెల ఐదవ తేదీన కనిగిరి మండలం మాచవరం గ్రామానికి చెందిన కుడుముల ప్రకాశం మాదిగ అను వ్యక్తిని రజక కులస్తులైన భూతం వారి పల్లి మధు ముఠా సభ్యులు 12 మంది దారుణంగా దాడి చేసి అత్యాయత్నం చేశారు. ఈ ఘటనలో గాయపడ్డ కుడుముల ప్రకాశం పారిపోయి గ్రామాల్లో తిరుగుతూ ఎట్టకేలకు అక్టోబర్ 11వ తేదీ ఒంగోలు చేరుకున్నాడన్నారు. అపస్మాని స్థితిలో ఉన్న అప్పస్మారక స్థితిలో ఉన్న కుడుముల ప్రకాశాన్ని ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్చగా చికిత్స పొందుతూ అక్టోబర్ 14వ తేదీన మరణించాడు అన్నారు. ఈ ఘటన క్రైమ్ నెంబర్ 335/25 హత్య, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గా కనిగిరి పోలీస్ స్టేషన్లో నమోదయింది. అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు హంతక భూతంవారి పల్లె మధు ముఠాకు గొడుగు పట్టారు. ప్రకాశం చర్చి పాస్టర్ అని ఎస్సీ మాదిగ కాదని అనేక ఫిర్యాదులు అధికారులకు చేశారు. తాము జిల్లా కలెక్టర్కు ఎస్పీలకు కలసి ప్రకాశం హత్యపై హత్య జరిగిన తీరు వివరించి ఈ కేసులో ఎస్సీ ఎస్టీ యాక్ట్ వేయించామన్నారు. చట్ట ప్రకారం ఎస్సీ, ఎస్టీ హత్య కేసుల్లో రెండు నెలల్లో బాధిత కుటుంబానికి రిలీఫ్ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వవలసి ఉంది కానీ కనిగిరి ప్రకాశం జిల్లా నుండి విడిపోయి మార్కాపురం జిల్లాలో కలవటం వలన మార్కాపురం కలెక్టరేట్ అధికారుల అలసత్వం వలన హత్యకు గురైన ప్రకాశం కుటుంబానికి రిలీఫ్ మంజూరు కాలేదు. ఇటీవల నెల రోజుల క్రితం మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీతను కలిసి తాము ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు కనిగిరి ఆర్డీవోని ప్రకాశం హత్యలో కుటుంబ సభ్యులకు పునరావాసం కొరకు రిపోర్టు పంపాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆర్డిఓ ఆఫీసుకు చేరిన కలెక్టర్ ఆదేశాలు పక్కనే ఉన్న కనిగిరి ఎమ్మార్వో ఆఫీస్ కి చేరలేదన్నారు. తాము కనిగిరి వచ్చి కుడుముల ప్రకాశం మొదటి సంవత్సరికం సందర్భంగా మాచవరం గ్రామానికి వెళ్లి అనంతరం కనిగిరి ఆర్డిఓ కార్యాలయం ఏవో ఇమ్మానియేల్ తో మాట్లాడి కనిగిరి ఎమ్మార్వో ఆఫీస్ కు కలెక్టర్ ఆదేశాల కాఫీ ఇప్పిచ్చామన్నారు. తదనంతరం కనిగిరి ఆర్డీవో కార్యాలయం ముందు కుడుముల ప్రకాశం మాదిగ కుటుంబానికి వెంటనే రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగం వ్యవసాయ భూమి ఇవ్వాలని మార్కాపురం జిల్లా కలెక్టర్ ను నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు కాకుమాను రవి,కన్వీనర్ మేడికొండ మురళి, సామాజిక ఉద్యమకారులు పాలేటి కోటేశ్వరరావు, న్యాయవాది, తెళ్ళ ఉదయ్, దేవరపల్లి గోపి వున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి అభ్యర్థులను గెలిపించుకుంటే ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవచ్చు

అంగన్వాడీ భవన ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 14)
తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే గ్రామాల అభివృద్ధి చెందాయని ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో రెండు కోట్ల పైకి నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో అరుంధతి కాలనీలో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడి భవనానికి 20 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి పూర్తి చేసామని ప్రహరీ గోడకు ప్రత్యేక నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నానని అన్నారు. అల్లూరు గ్రామంలో సిమెంట్ రోడ్డు కూడా చేసుకుని పనులు కూడా త్వరలో ప్రారంభం ఇస్తారని అన్నారు. 2014 19లో జరిగిన అభివృద్ధి తప్ప ఆ తర్వాత వచ్చిన వైసీపీ ఒక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టలేదని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను గెలిపించుకుంటే ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుందని ప్రజలు ఎవరు అభివృద్ధి చేస్తున్నారు గుర్తుంచుకొని వారికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కళ్యాణ్ వర్మ, టిడిపి సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షుడు దాసరి పోలయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు జి సుబ్బారావు, పాటిబండ్ల రంగయ్య, సుధాకర్, సురేష్, బ్రహ్మయ్య, ఆశీర్వాదం, నోవాకు, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.





